
ఫ్యాక్టరీ-1


ఫ్యాక్టరీ-2 (ఆటోమేటెడ్ ఫౌండ్రీ)


మౌల్డింగ్ యూనిట్


ట్రై-ట్రాక్ ఇండక్షన్ ఫర్నేస్


షాట్ బ్లాస్టింగ్ మెషిన్


మెటల్ టెస్టింగ్ మెషిన్


కంప్యూటరైజ్డ్ మెషిన్ (V.M.C.)


కంప్యూటరైజ్డ్ మెషిన్ (C.N.C.)



కంప్యూటరైజ్డ్ మెషిన్ (H.M.C.)


మోనోబ్లాక్ టెస్టింగ్


కంప్యూటరైజ్డ్ మెషిన్ (V.M.C.)


కంప్యూటరైజ్డ్ మెషిన్ (V.M.C.)


అసెంబ్లింగ్ లైన్ కన్వేయర్


4-యాక్సిస్ మెషినింగ్ సెంటర్

# జాతీయ అవార్డు గ్రహీతలు


కేంద్ర చిన్న మధ్యతరహా శాఖ మంత్రిచే
అవార్డు స్వీకరిస్తున్న
**శ్రీ కొత్త సుబ్రహ్మణ్యం**



రాష్ట్రపతి చేతులమీదుగా
అవార్డు స్వీకరిస్తున్న
**శ్రీ గడ్డిపాటి శేషగిరిరావు**

## కుమార్ పంప్స్ & మోటార్స్

ఆంధ్రప్రదేశ్‌లో
పంపుల తయారీకి
ఆద్యులు
నాణ్యతలో నేటికి
తలవంచని
నాణ్యతారాధకులు


హ్యాండ్ పంపు



పిస్టన్ పంపు


గేర్‌బాక్స్



మోనోబ్లాక్ (స్లో స్పీడ్)



మినీ మోనోబ్లాక్


బూస్టర్ పంపు


3 ప్లంజర్ పంపు


మోనోబ్లాక్ (హై ఫ్లో)



జెట్ పంపులు


షాలోవెల్


ఓపెన్‌వెల్ సబ్‌మెర్సిబుల్ పంపు


మోనోబ్లాక్ (హై స్పీడ్)



అగ్రికల్చర్ మోనోబ్లాక్


ఆయిల్ ఇంజన్ పంపు


సెల్ఫ్‌ప్రైమింగ్ పంపు



సబ్‌మెర్సిబుల్ పంపులు



ఓపెన్‌వెల్ సబ్‌మెర్సిబుల్ పంపు



ఇండక్షన్ మోటార్


మల్టీస్టేజ్ సబ్‌మెర్సిబుల్ పంపు

SINCE 1971

**Kumar®**

AN ISO 9001 : 2015 QMS CERTIFIED COMPANY

**PUMPS & MOTORS**

SUPERIOR QUALITY • SUPERIOR VALUE

GOLDEN JUBILEE 2020-21 · 50 YEARS · In Customer Service Since 1971

## అలుపెరుగని కుమార్ పంపులు
## మన్నికతో రాజీపడని కుమార్ యాజమాన్యం

**కుమార్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్** వారి నమస్కారములు. మేము ఆంధ్రప్రదేశ్‌లో పంపుల తయారీకి శ్రీకారం చుట్టి **4 దశాబ్దాలు** గడిచి రజతోత్సవం నుండి స్వర్ణోత్సవానికి బంగారు బాట వేసుకుంటూ వినియోగదారుల నీటి అవసరాలు తీర్చటానికి అనేక పంపులను నమ్మకమైన నాణ్యతతో మరియు సరసమైన ధరలకు ఉత్పత్తిచేస్తూ, ఉచిత సర్వీసు సదుపాయము కలుగజేస్తున్నాము. నాణ్యత విషయములో రాజీపడకుండా అంతర్జాతీయ ప్రమాణాలకు అణుగుణంగా ఉత్పత్తులను తయారు చేస్తున్నాము. మేము తయారుచేయు అన్ని ఉత్పత్తులను కంప్యూటరైజ్డ్ పరిజ్ఞానముతో కూడిన **Automated Foundry** మరియు **C.N.C., V.M.C. & H.M.C.** యంత్రములను మరియు ఆటోమేటిక్ వైండింగ్ మిషన్స్‌ని మాత్రమే ఉపయోగిస్తున్నాము. కాబట్టి నాణ్యత విషయములో పంపులు మరియు మోటార్లకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు కలుగవు. మేము తయారుచేయు ఉత్పత్తులు భారతదేశ ప్రమాణాల సంస్థ (BIS) వారు నిర్దేశించిన ISI నాణ్యతా ప్రమాణాలను పాటించుతూ మరియు TUV Nord వారి అంతర్జాతీయ సంస్థ యొక్క ISO 9001 : 2015 QMS Certification ఆమోద ముద్రను కలిగి ఉన్నవి.

ఒకప్పుడు పంపుల పరిశ్రమకు తమిళనాడులోని కోయంబత్తూరు పెట్టింది పేరుగా ఉండేది. అలాంటి పరిస్థితులలో మన ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా, తెనాలిలో ఈ పరిశ్రమను స్థాపించి వారికి ధీటుగా మన రాష్ట్రంలో ఈ పంపులను, మోటార్లను తయారుచేస్తూ తమిళనాడుకే కాక దేశములోని అన్ని రాష్ట్రాలకు ఎగుమతి చేస్తూ పంపుల రంగంలో అగ్రగామిగా నిలిచియున్నాము. దానిని గుర్తించి **మన భారత ప్రభుత్వం 2011 సంవత్సరంలో ఉత్తమ జాతీయ పారిశ్రామిక వేత్త అవార్డును "శ్రీ కొత్త సుబ్రహ్మణ్యం" గారికి, సబ్‌మెర్సిబుల్ పంప్స్‌లో ఉత్తమ జాతీయ నాణ్యత అవార్డును "శ్రీ గడ్డిపాటి శేషగిరిరావు" గారికి ప్రధానం చేసినారు.** అలాంటి మా సంస్థ నుంచి తయారుచేస్తున్న ఉత్పత్తులను మన పరిసర ప్రాంతాలకే పరిమితం కాకుండా అనేక ఇతర ప్రాంతాలకు అనువైన మోడల్స్‌ను సరసమైన ధరలతో మీకు అందిస్తున్నాము/ తెలియపరుస్తున్నాము.



## హ్యాండు పంపు :-

హ్యాండు పంపుల రంగంలో కుమార్ పంప్స్ ఒక సరికొత్త విప్లవాన్ని సృష్టించినవి. దీర్ఘ (జీవిత) కాల వాడకము కొరకు పంపులకు **స్టెయిన్‌లెస్ స్టీలు బోల్టులు, బుష్ మరియు రాడ్‌లు** ఉపయోగించడమైనది. దీనివలన పంపు శబ్దము లేకుండా, ఎటువంటి అరుగుదల లేకుండా వాటర్ ఫ్రీగా వస్తుంది. పంపు పార్టులను కంప్యూటరైజ్డ్ మిషనరీ (సి.యన్.సి.) మీద టర్నింగ్ చేయడము వలన వాషర్లు తరచుగా మార్చవలసిన అవసరము లేదు.

**లభ్యమగు మోడల్స్**
నెం. 2, 4, 5 & 6

IS : 8472



## సెల్ఫ్ ప్రైమింగ్ పంపులు, బూస్టర్ పంపు & షాలోవెల్ పంపు :-

అతి సామాన్య ప్రజలకు (ఇంటింటికి) ప్రతిఇంటా అందుబాటులో ఉండే విధంగా ఆధునిక టెక్నాలజీతో డిజైన్ చేయబడినది. ఇంటి వాడకమునకు తక్కువ ఖర్చుతో, తక్కువ కరెంటుతో ఎక్కువ నీటికి ఈ మోనోబ్లాకు ఎంతో ఉపయోగకరముగా ఉంటుంది. దీనిలో థర్మోస్టాట్ (T.O.P.) ఉపయోగించడము వలన మోనోబ్లాకును లోఓల్టేజి మరియు హైఓల్టేజీ నుండి వైండింగ్ కాలిపోకుండా కొంతవరకు రక్షణ కల్పిస్తుంది. గంటకు 3200 లీటర్ల నీటిని పంప్ చేయును. దీని లోపల స్టెయిన్‌లెస్ స్టీలు మెయిన్‌సాఫ్ట్ ఉపయోగించడమైనది. సహజముగా ఇంటి వాడకమునకు రోజుమొత్తం మీద అరగంట సమయం మోటారు వేస్తే వాటర్ రోజు మొత్తం సరిపోతుంది. దీనికి 3 గంటలకు 1 యూనిట్ మాత్రమే కాలుతుంది. అంటే మీకు 6 రోజులకు 1 యూనిట్ కరెంటు మాత్రమే కాలుతుంది. మీకు నెలకు 5 యూనిట్లు కాలుతుంది. **నెలకు 30 రూపాయలు ఖర్చు** అవుతుంది.

**లభ్యమగు మోడల్స్ :**
హెచ్.పి.- 0.5 (సెల్ఫ్ ప్రైమింగ్)
**నీటిని పైకి పంపుచేయు సామర్థ్యము :**
*20 నుండి 100 అడుగుల వరకు*
**నీటిని తోడు సామర్థ్యము :**
*గంటకు 3200 నుండి 1000 లీటర్ల వరకు*
**పైపు సైజు :** 1" × 1"

**మిని మోనోబ్లాక్** : సెక్షన్ 25 అడుగులు, డెలివరి 35 అడుగులు
**షాలోవెల్ పంపు** : సెక్షన్ 30 అడుగులు, డెలివరి 40 అడుగులు
**హై ఫ్లో పంపు** : సెక్షన్ 25 అడుగులు, డెలివరి 80 అడుగులు
**బూస్టర్ పంపు** : బాత్‌రూమ్‌లో షవరు, ట్యాప్స్ నీటి ప్రెజర్ పెంచటానికి ఉపయోగిస్తారు

IS : 996



## పిస్టన్ పంపు :-

పిస్టన్ పంపుల రంగంలో కుమార్ పిస్టన్ పంప్స్ సరిక్రొత్త విప్లవాన్ని సృష్టించినవి. దీని గొప్పతనం దీర్ఘకాలిక మన్నిక. ఇందులోని ప్రతి వస్తువు ఎవరు ఇవ్వలేని, తయారు చేయలేని క్వాలిటీతో లభిస్తున్నవి. ఈ పంపునందు గన్‌మెటల్ గ్లాండు, బుష్ నట్ మరియు స్టెయిన్‌లెస్ స్టీలు రాడ్స్, బోల్టులు, ఇంపోర్టెడ్ రబ్బరు వాషర్లు ఇలా ప్రతి వస్తువు సరికొత్త నాణ్యత కూడికొని ఉన్నది. దీనికి ఉపయోగించు మోటారు ఐ.యస్.ఐ. మార్కు కలిగి ఉన్నది. దీనిలో ఇంకో విశిష్టత ఇంపోర్టెడ్ T.O.P. వైండింగ్‌లో బిగించబడి ఉన్నది. ఇది మోటర్ వైండింగ్‌ను లోఓల్టేజి మరియు హైఓల్టేజి నుండి కాలిపోకుండా కొంత వరకు రక్షణ కలిగిస్తున్నది. ఇంటి వాడకమునకు ½ HP మోటరు, (¾") డెలివరి పంపు సరిపోతుంది.

**లభ్యమగు మోడల్స్**
**పంపు సైజులు :**
1" × ¾", 1¼" × 1", 1½" × 1¼"
**మోటారు హెచ్.పి. :** 0.5 నుండి 1.5
**నీటిని పైకి పంపుచేయు సామర్థ్యము :**
20 నుండి 100 అడుగుల వరకు
**నీటిని తోడు సామర్థ్యము :**
*గంటకు 1800 నుండి 4300 లీటర్ల వరకు*



IS : 8472

## మోనోబ్లాకు :-

ఇది స్లో స్పీడు హెవీ మోనోబ్లాకు. దీర్ఘకాల పనితనం కొరకు సుపీరియర్ క్వాలిటి బేరింగ్స్, మెకానికల్ సీలు, మరియు గన్‌మెటల్ ఇంపెల్లరు ఉపయోగించడమైనది. స్టెయిన్‌లెస్ స్టీలు బోల్టులు వేయబడినవి. వీటివలన పంపు దీర్ఘకాలము పనిచేసిన తరువాత పంపులో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఏర్పడినప్పుడు రిపేరు చేసుకొనుటకు అనుకూలముగా ఉండును. నాణ్యత గల స్టాంపింగ్స్, కాపరు వైరు ఉపయోగించడమైనది. దీనిలో థర్మోస్టాట్ (T.O.P.) ఉపయోగించడము వలన మోనోబ్లాకు లోఓల్టేజి మరియు హైఓల్టేజిల నుండి వైండింగ్ కాలిపోకుండా కొంత వరకు రక్షణ కల్పిస్తుంది.

**లభ్యమగు మోడల్స్ :**
0.5 హెచ్.పి. నుండి 1 హెచ్.పి.
**నీటిని పైకి పంపుచేయు సామర్థ్యము :**
20 నుండి 80 అడుగుల వరకు
**నీటిని తోడు సామర్థ్యము :**
*గంటకు 2800 నుండి 1800 లీటర్ల వరకు*
**పైపు సైజు :** 1" × 1"

IS : 12225



## జెట్ పంపు :-

ఇది హైస్పీడు హెవీ జెట్ పంపు. దీని గొప్పతనము దీర్ఘకాలిక పనితనము. దీనిలో సుపీరియర్ క్వాలిటీ బేరింగ్స్, మెకానికల్ సీల్, గన్‌మెటల్ ఇంపెల్లర్ ఉపయోగించడమైనది. ఈ జెట్ పంపుకు స్టెయిన్‌లెస్ స్టీల్ మెయిన్ సాఫ్ట్ ఉపయోగించటం వలన లోపలి భాగములు తుప్పు పట్టకుండా మరియు త్వరగా అరిగి పోకుండా దీర్ఘ కాలము పని చేయును. జెట్ పంపునకు వచ్చు జెట్ అసెంబ్లీ పూర్తి గన్‌మెటల్‌తో పోత పోయబడినది. కావున ఇది కూడా దీర్ఘ కాలము పనిచేయును. దీని మోటారు లోపల ఇంపోర్టెడ్ T.O.P. బిగించబడి ఉన్నది. ఇది మోటారు వైండింగ్‌ను లో ఓల్టేజి మరియు హై ఓల్టేజి నుండి కాలిపోకుండా కొంత వరకు రక్షణ కల్పిస్తుంది.

**లభ్యమగు మోడల్స్ :**
0.5 హెచ్.పి. నుండి 2 హెచ్.పి. వరకు
**నీటిని అడుగుభాగము నుంచి పైకి పంపుచేయు సామర్థ్యము :**
30 నుండి 180 అడుగుల వరకు
**నీటిని తోడు సామర్థ్యము : :**
*గంటకు 2200 నుండి 500 లీటర్ల వరకు*
**పైపు సైజులు :**
1¼" × 1" × 1", 1½" × 1¼" × 1"



## మోనోబ్లాకు (సెంట్రీఫ్యూగల్) :-

ఇవి హైస్పీడు హెవీ మోనోబ్లాకులు. ఎటువంటి నీటి అవసరాలకైనా ఉపయోగించుటకు వీలుగా అత్యంత సాంకేతిక పరిజ్ఞానముతో తయారు చేయబడినవి. ఈ మోనోబ్లాకులకు స్టెయిన్‌లెస్ స్టీల్ మెయిన్‌సాఫ్ట్ ఉపయోగించడమైనది. దీనిలోని ప్రతి చిన్న చిన్న విడి భాగాలు కంప్యూటరైజ్డ్ మిషన్ల మీద తయారు కాబడుచున్నవి. ఇవి లో ఓల్టేజిలో కూడా అత్యంత అద్భుతంగా నీటిని పైకి పంపు చేయును. వీటికి ఉపయోగించు ఇంపెల్లరుకు రస్ట్ ప్రూఫ్ (తుప్పు రాకుండా) సరికొత్త పెయింటింగ్ టెక్నాలజీ ఉపయోగించడమైనది. దీనివలన ఎలాంటి నీటిలో నైనా ఈ పంపును ఉపయోగించిన పంపు లోపల తుప్పు పట్టదు. దీని మోటారు లోపల ఇంపోర్టెడ్ T.O.P. బిగించబడిఉన్నది. ఇది మోటారు వైండింగ్‌ను లో ఓల్టేజి మరియు హై ఓల్టేజి నుండి కాలిపోకుండా కొంతవరకు రక్షణ కల్పిస్తుంది.

**లభ్యమగు మోడల్స్ :**
0.5 హెచ్.పి. నుండి 2 హెచ్.పి.
**నీటిని పైకి పంపుచేయు సామర్థ్యము : :**
20 నుండి 60 అడుగుల వరకు
150 నుండి 120 అడుగుల వరకు
**నీటిని తోడు సామర్థ్యము : :**
*గంటకు 13200 నుండి 5400 లీటర్ల వరకు*
*గంటకు 7000 నుండి 4000 లీటర్ల వరకు*
**పైపు సైజులు :** 1" × 1", 1½" × 1½"
2" × 2", 2½" × 2", 3" × 2½",
1½" × 1¼", 1¼" × 1",
3" × 3", 4" × 4"



IS : 8034

## సబ్‌మెర్సిబుల్ పంప్స్ (V3,V4 & V6,V8) :-

ఇవి సింగిల్ ఫేస్ మరియు త్రీ ఫేస్ మోడల్స్‌లో లభ్యమగును. వీటికి ఉపయోగించు లోపలి మరియు వెలుపలి ఎక్కువ విడి భాగములు తుప్పు పట్టకుండా స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారుచేయబడినవి. ఇది జెట్ పంపు కన్నా ఎక్కువ నీటిని పైకి పంపు చేయును. దీని వలన విద్యుత్ ఖర్చు కూడా ఆదా అవుతుంది. ఎయిర్‌లాక్ మరియు ఫుట్‌వాల్వుల వలన ఏర్పడే ఇబ్బందులు ఈ పంపులను ఉపయోగించి నిరోధించవచ్చు. దీనికి ఉపయోగించు ప్యానల్ బాక్సు అత్యంత సాంకేతిక పరిజ్ఞానముతో కూడుకొని ఉన్నది. అందువలన దీనికి వేరే స్టార్టరు బిగించవలసిన అవసరము లేదు. ఖర్చు కూడా తగ్గుతుంది. దీని ప్యానల్ బాక్సులో కెపాసిటర్స్ బిగించుట వలన మోటారు లో ఓల్టేజిలో కూడా నిరంతరముగా పని చేయుటకు సహకరిస్తుంది. V6 & V8 మోడల్స్‌లో లభ్యమగు సబ్‌మెర్సిబుల్ పంపులకు గన్‌మెటల్ ఇంపెల్లర్స్ వాడటం జరిగినది. దీని వలన పంపు యొక్క జీవిత కాలం పెరుగును.

**లభ్యమగు మోడల్స్ :**
1.0 హెచ్.పి. నుండి 20.0 హెచ్.పి.
**నీటిని అడుగుభాగము నుంచి పైకి పంపుచేయు సామర్థ్యము :**
40 నుండి 800 అడుగుల వరకు
**నీటిని తోడు సామర్థ్యము :**
*గంటకు 900 నుండి 1,00,000 లీటర్ల వరకు*
**పైపు సైజులు :** 1"- 4"

IS : 9079



## 1 ఫేస్ & 3 ఫేస్ అగ్రికల్చర్ మోనోబ్లాకు :-

వ్యవసాయ దారుల నీటి అవసరములకు 2 H.P. నుండి 10 H.P. వరకు వివిధ సైజులలో అత్యంత నాణ్యతతో తయారు చేస్తున్నాము. రస్టు ప్రూఫ్ (తుప్పు రాకుండా) సరికొత్త పెయింటింగ్ టెక్నాలజీ ఉపయోగించడమైనది. దీని వలన ఎలాంటి నీటిలో నైనా ఈ పంపుని ఉపయోగించిన పంపు లోపల తుప్పు పట్టదు. ఇది 350–440 వోల్టుల కరంటు హెచ్చు తగ్గులను తట్టుకొంటుంది. ఈ పంపు నందు వాడబడిన అన్ని మెటీరియల్స్ అనగా కాపరు వైరు, బేరింగ్స్ మరియు పోత ఇనుము ఐ.యస్.ఐ. నాణ్యత ప్రమాణములు కలిగినవి. ఎటువంటి పరిస్థితులలో నైనా పని చేయునట్లు ఆటోమేటిక్ కంప్యూటరైజ్డ్ మెషనరీలపై తయారు చేయబడినది.

**లభ్యమగు మోడల్స్ :**
హెచ్.పి. : 2, 3, 5, 7.5 మరియు 10
**నీటిని పైకి పంపు చేయు సామర్థ్యము :**
20 నుండి 80 అడుగుల వరకు
**నీటిని తోడు సామర్థ్యము :**
*నిముషమునకు 2900 నుండి 300 లీటర్ల వరకు*
**పైపు సైజులు :** 2½" × 2", 3" × 2½"
6" × 6", 5" × 5", 3" × 3"
4" × 3", 4" × 4"



## ఆయిల్ ఇంజన్ పంపు :-

ఇవి అత్యంత నాణ్యతతో కూడిన హెవీ పంపులు. వీటిని రొయ్యలు, చేపల చెఱువులకు మరియు వ్యవసాయమునకు ఉపయోగించుటకు వీలుగా వివిధ సైజులలో అత్యంత నాణ్యతతో తయారు చేస్తున్నాము. ఈ పంపులోని బేరింగ్సు, ఆయిల్ సీల్స్ అత్యంత నాణ్యతతో, వేరెవ్వరూ ఇవ్వలేని క్వాలిటీతో లభ్యమగుచున్నవి. ఈ పంపులో వచ్చు మెయిన్ సాఫ్ట్ స్టెయిన్‌లెస్ స్టీల్ సాఫ్ట్‌తో తయారు చేయబడినది. అందువలన ఈ పంపుతో ఉప్పు నీటిని తోడినా కూడా ఈ సాఫ్ట్‌కు తుప్పు పట్టదు. అందువలన ఆయిల్ సీల్సు ఎక్కువ కాలము మన్నికను కలిగి ఉండును. అలాగే ఈ పంపు కేసింగునకు మరియు ఇంపెల్లరుకు తుప్పు పట్టకుండా సరికొత్త పెయింటింగ్ టెక్నాలజీని ఉపయోగించడమైనది. ఇవి మిగతా పంపులకన్నా ఎక్కువ నీటిని పంపు చేయగల సామర్థ్యము కలిగి ఉన్నవి.

**లభ్యమగు మోడల్స్ :**
ఆయిల్ సీల్ మరియు ప్యాకింగ్ రోప్ టైప్
**నీటిని పైకి పంపుచేయు సామర్థ్యము :**
20 నుండి 50 అడుగుల వరకు
**నీటిని తోడు సామర్థ్యము :**
*నిముషమునకు 3600 నుండి 660 లీటర్ల వరకు*
**పైపు సైజులు :** 1" × 1", 3" × 2½"
4" × 4", 6" × 6"

**గమనిక :** *ఇంకను మేము వివిధ రకములైన పంప్స్ మరియు మోటార్స్‌ను తయారు చేస్తున్నాము. కాబట్టి మీ నీటి అవసరముల నిమిత్తము (ఇళ్ళకు, వ్యవసాయమునకు, పరిశ్రమలకు) మీకు ఏదైనా పంప్స్ గాని, మోటార్స్ గాని అవసరమైన యెడల మీ సమీప ఆథరైజ్డ్ డీలర్‌ను కానీ లేదా మా కంపెనీ వారిని గాని సంప్రదించిన యెడల మీకు తగిన సలహాలు (సజెషన్స్) ఇచ్చి దానికి అవసరమైన పంప్ / మోటార్ గ్యారంటీ మీద డెలివరి ఇవ్వగలము.*

**గమనిక: మోటారు నందు నీరు (వర్షపు నీరు వగైరా) పోయి వైండింగ్ కాలిపోయిన ఎడల వారంటీ వర్తించదు.**